www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 14, ఏప్రిల్ 2025

పేజీలు: 04





## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి

# తోడ్పాటునందిస్తా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ..

- సీఎంను కలసిన ఝాన్సీ, యశస్వినీ రెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరిగంటి సైదులు)-ఏప్రిల్ 13:

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి గారి సానుకూల స్పందన తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి అభ్యర్థన సానుకూలంగా స్పందించారు.

మిగతా 2లో..



## భక్తులతో కిటకిటలాడిన

# సలేశ్వరం జాతర



## ఝాన్సీ, యశస్వినీరెడ్డి నాయకత్వంలోనే

# పనిచేస్తా..



- ఎట్టి పరిస్థితుల్లోనైనా కాంగ్రెస్ మారే ప్రసక్తే లేదు
- బిఆర్ఎస్ నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తుంది
- నెమరు గోమ్ముల ప్రవీణ్ రావు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరిగంటి సైదులు)-ఏప్రిల్ 13:

కాంగ్రెస్‌తోనే పార్టీలోనే ఉంటాను. నేను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల పై నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతిపక్ష బిఆర్ఎస్ నాపైన రాజకీయంగా పరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో కూడా నేను పార్టీ మారే ప్రసక్తి లేదు, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటాను. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గంలో అధిక స్థానాలు గెలిచే విధంగా పని చేయడమే ప్రస్తుతం

మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్

సోమవారం 14, ఏప్రిల్ 2025









# భక్తులతో కిటకిటలాడిన సలేశ్వరం జాతర

- వెళ్ళొస్తాం.. మల్లొస్తాం లింగమయ్య

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)- ఏప్రిల్ 13:**

నాగర్ కర్నూల్ జిల్లా లో దక్షిణ తెలంగాణ అమర్నాథ్ గా పిలిచే సలేశ్వరం లింగమయ్య జాతర వేడుకలు ముగిశాయి. సలేశ్వరం జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సలేశ్వరం జాతర సందర్భంగా భక్తులు ఇబ్బందులు నడుమనే లింగమయ్యను దర్శించుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం రాంపూర్ పెంట సమీపంలోని అమ్రాబాద్ పులుల అభయారణ్యం పరిధిలోని నల్లమల్ల కొండల్లో ఆలయం ఉంది. ప్రతి ఏడాది చైత్ర పౌర్ణమి సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే సలేశ్వరం లింగమయ్య జాతర ముగింపు వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 11 నుంచి 13 వరకు జాతర నిర్వహించారు. అభయారణ్యం పరిధిలో ఆలయం ఉండడంతో అటవీశాఖ అనుమతులతో జాతర నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన జాతర వేడుకలు తెరిపించేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర చెందిన వేలాది మంది భక్తులు లింగమయ్య స్వామిని దర్శించుకున్నారు. వివిధ మార్గాల ద్వారా రాంపూర్ పెంట వరకు చేరుకున్న భక్తులు అక్కడి నుంచి కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. దట్టమైన అభయారణ్యంలో కొండలు, కోనలు.. రాళ్లు రప్పలు దాటుకుంటూ కర్రల సాయంతో ఆలయానికి చేరుకునే సమయంలో 'వస్తున్నాం వస్తున్నాం' లింగమయ్య దర్శనం తర్వాత తిరుగు ప్రయాణంలో 'వెళ్ళొస్తాం మల్లొస్తాం లింగమయ్య' అంటూ శివనామస్మరణతో సాగే యాత్ర ప్రతిభక్తులు మదిలో చిర స్మరణీయంగా నిలిచిపోతుంది. మూడు రోజుల వ్యవధిలో రెండు లక్షల మంది పైగా భక్తులు ఆలయాన్ని దర్శించుకుని ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

### భక్తులకు తప్పని ఇబ్బందులు

సలేశ్వరం చేరుకోవడానికి భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ సేవలు కేవలం పుల్లాయపల్లి పెంట వారికి ఉండడం అక్కడి నుంచి ఆటోలు ఇతర మార్గాల ద్వారా రాంపూర్ పెంట అక్కడి నుంచి కాలినడకన సలేశ్వరం క్షేత్రానికి చేరుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. జాతర చివరి రోజైన ఆదివారం సైతం భక్తుల అవస్థలు వర్ణనాతీతం. అటవీ నిబంధనల పేరుతో యాత్రికుల వాహనాలను మన్ననూరు అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద టోల్ వసూలు.. ప్లాస్టిక్ వస్తువుల పరిశీలన నెమ్మదిగా జరగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో సలేశ్వరం క్షేత్రానికి వచ్చే వాహనాలు హైదరాబాద్ %-% శ్రీశైలం ప్రధాన రహదారిపై భారీగా బారులు తీస్తూ కనిపించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు వాహనాల్లో వెళ్లే యాత్రికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పౌర్ణమి సందర్భంగా సలేశ్వరానికి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలతో పాటు.. ఆలయానికి వెళ్లే రహదారి పొడవునా భక్తజనంతో కిటకిటలాడిపోయింది. సలేశ్వర ఆలయానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అచ్చంపేట ఆర్ డివో మాధవి డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటులను పర్యవేక్షించారు. డిఎఫ్ఓ రోహిత్ గోపిడి అటవీశాఖ సిబ్బందితో ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.

# విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ ఎన్ఎస్ఎస్

- విద్యార్థుల సేవలు అభినందనీయం
- ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి

**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 13:**

విద్యార్థి దశ నుంచే విద్యార్థులలో సామాజిక స్పృహః కల్పించాలన్నదే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని ప్రత్యేక అధికారి పరంగి రవి, అన్నారు. గురువారం కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ శిబిరం రాం నగర్, సీతారాంపురం లో ముగింపు సంద ర్భంగా ముఖ్య అతిథిగా నోడల్ కళాశాల ప్రిన్సిపాల్ యం, అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మూడవ నమ్మకాలు, బాల్య వివాహాలు, పిచ్చి మొక్కల తొలగింపు, డ్రాప్స్ వంటి వాటిపై ప్రజ ల్లో అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన ఏర్పడుతుం దన్నారు. శిబిరంలో సమూహ జీవనం, ఒకరికొకరు సాయం చేయడం కోసం అవసరమైన సామర్థ్యాన్ని అత్య వసర పరి స్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలన్నారు. 'నా కోసం కాదు మీకోసం' మనమంతా సమాజం కోసం అన్నే ఎన్ఎస్ఎస్ మోటోను ప్రతీ విద్యార్థి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాండాక్టర్ ఆర్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఏ ఇ ఓ శిరీష, కళాశాల అధ్యాపక బృందం,డాక్టర్ కృష్ణ గోపాల్, కే గోపాల్, ముంతాజ్ బేగం, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది ప్రేమ్ నాయక్, చాంద్ బి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులు ముందస్తు జాగ్రత్త వహించాలి

- రైతులు పండించిన పంట నీటిపాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 13:**



వాతావరణ దృశ్య రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పండించిన పంట నీటిపాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ.. తాజా వాతావరణ పరిస్థితులు బట్టి రైతులు గ్రామీణ ప్రజలకు కొన్ని రోజులుగా మారతున్న వాతావరణ పరిస్థి తులు వానలు పడే సూచనలు ఉన్నాయని, రైతులు తమ పంటల విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. రైతులు పండించిన ధాన్యం, పంటలను ఓపెన్ లో ఉంచకుండా షెడ్లు, గోడౌన్లలో సురక్షితంగా ఉంచాలి, నీరు నిలిచే స్థలాల్లో రైతులు దృష్టి పెట్టాలి, ఉరకల పంటలు కోతకు సిద్ధంగా ఉన్న పంటలకు తడిగా మారకుండా చూడాలి అలాగే గ్రామ ప్రజలు కూడా మట్టిచరుగు గల ప్రాంతాల్లో, నీరు నిలిచే చోట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు అజాగ్రత్తగా బయటకి వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలి, విద్యుత్ తీగలు, చెట్లు విరిగే ప్రమాదాలపై గ్రామ పంచాయితీలతో పాటు రెవెన్యూ సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వాతావరణ దృశ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు కలిసి పనిచేయాలి. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.



## పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

(మొదటిపేజీ తరువాయి..)

ముందుగా సీఎం పాలకుర్తి సమ్మక్క సారక్కలు ఎలా ఉన్నారు.. చెల్లి యశస్విని రెడ్డి బాగున్నవా.. అంటూ పలకరించారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా మరియు ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు కేటా యిస్తావని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ఝాన్సీ, యశస్వినీరెడ్డి న్యాయకత్వంలోనే పని చేస్తా

(మొదటిపేజీ తరువాయి..)

నా ముందున్న కర్తవ్యం అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తాను, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు తెలియజేస్తున్నాను వారు అన్నారు.

# అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 13

అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య లు అన్నారు. ఆదివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకురాలు కొండ బత్తుల రాధాదేవి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళి కృష్ణ, నాగమల్లయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రాంతాలు యాజమాన్యాలు క్యాడర్లు మతాలు కులాలు అతీతంగా ఉపాధ్యాయులందరికీ ఒకే



సంఘం ఉండాలనే చారిత్రక నేపథ్యంలో ఆవిర్భవించి మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్య అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. సమాజంలో అంతరాలు లేని విద్యను అందించడం కోసం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చైతన్య కార్యదర్శులు రాయలు ,వనజ, సుల్తానా బేగం, మౌనిక, మమత, స్రవంతి, పల్లవి, యమునా, వెంకటేశ్వర్లు, వంశీ, రజనీకాంత్, రంజిత్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యాల్లో మాజీ ఎంపీ రావుల

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి లో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి పాల్గొన్నారు. మాజీ జేఏసీ చైర్మన్ వేణుగోపాల్ కుమారుడు సాయి కృష్ణ, సవిత దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మారం బాలకృష్ణ సోదరుడి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత గంజి హమాలీలు చేపట్టిన కోట మైసమ్మ పండగకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రత్యేక పూజలు చేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, యాదయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 13:

జర్నలిస్టు కందుల శ్రీశైలం తండ్రి సోమయ్య ఇటీవల వయోభారంతో మృతి చెందారు. ఆదివారం సహచర జర్నలిస్టులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయినవాళ్లు దూరమైనప్పుడు అధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగు లక్ష్మణ్ గౌడ్, సుంకరి ఓంకార్, బైరి విక్రమ్, దుర్సోజు రాజశేఖర్, ఓరుగంటి సైదులు, జాటోతు దామోదర్, జాటోతు సుధాకర్ పాల్గొన్నారు.

# కవి సమ్మేళనానికి బిర్రు పరమేశ్వర్ కు ఆహ్వానం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 13:



అంతర్జాతీయకవి సమ్మేళనంలో పాల్గొనేందుకు మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బిర్రు పరమేశ్వర్కు ఆహ్వానం అందింది. తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 8న హైదరాబాద్ లోని త్యాగరాయగానసభలో సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా అంత ర్జాతీయ కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి గత కొంత కాలంగా పలు వేదికలపై సామాజిక అంశాలపై కవితా గానం చేస్తూ పరమేశ్వర్ మన్ననలు పొందాడు. ఈ మేరకు తెలుగు భాషకు పట్టాభిషేకం' అనే అంశంపై ప్రత్యేక కవితా గానం చేసేందుకు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆహ్వానం పంపారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

**మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్,నాచారం:

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాచారం లో దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా, పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసి అన్ని వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర



ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి, మహేష్ యాదవ్, బొల్లం నరేష్, నూతల కంటి రాజు, రమాకాంత్, లోకేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, కిషోర్ కుమార్, తన్నీరు రాకేష్, సునీల్ రెడ్డి, క్రాంతి కిషోర్, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తలకు బంగారు నంది అవార్డుతో సన్మానం

**- అవార్డు గ్రహీతలు ముడి పద్మావతి, కందూరి సుధాకర్**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 13

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల వాసులు అయిన హెల్ప్ సొసైటీ వ్యవస్థాపకురాలు ముడి పద్మవతి కీ ఉమామహేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ వారు చేసిన సామాజిక కార్య క్రమాలను భాగంగా రవీంద్ర భారతి లో జరిగిన బంగారు నంది అవార్డులలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నో కార్యక్రమాలు చేసి సామాజిక సేవగా గుర్తించబడిన జిసిఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడీ పద్మావతికి బంగారు నంది అవార్డు ప్రధానం చేయడంతో పాటు సన్మానం చేయడం జరిగింది అదేవిధంగా ఉమామహేశ్వర దేవస్థానాన్ని మర్యాద గోపాల రెడ్డి తరువాత



అత్యధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు వచ్చే విధంగా పనులు చేసిన ఉమామహేశ్వర క్షేత్రాన్ని అనితర సాధ్యంగా అభివృద్ధి చేసి కార్యదీక్ష ప్రాధాన్యరుడు కందూరి సుధాకర్ అంటేనే అభివృద్ధి బ్రాండ్ గా రాష్ట్రంలో శ్రీ ఉమామహేశ్వర చేత్రాన్ని ఆకర్షణీయంగా పకృతి రమణీయంగా అన్ని సౌకర్యాలతో ఎన్నో అభివృద్ధి పనులను కొండపైకి ఎక్కడానికి మెట్లు కార్యాలయాలు వసతి గృహాలు ఉమామహేశ్వర క్షేత్రాన్ని టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడంతో వారు చేసిన కార్యక్రమాలను గుర్తించి జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డును ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఇరువురికి గ్రామస్తులు వ్యక్తం చేయడం జరిగినది.

# అనారోగ్యంతో కరణం కిట్టు మృతి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి పట్టణానికి చెందిన కరణం కిట్టు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందారు. వనపర్తి పట్టణ ప్రజలకే కాకుండా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలకు సాధారణ ప్రజానీకానికి ఆయన చాలా సుపరిచితులు. కరణం కిట్టు అంటే తెలియని వారే ఉండరు. అలాంటి వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో వనపర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. తన చిన్ననాటి మిత్రులు ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన ఇక లేరంటే నమ్మశక్యం కావడం లేదంటూ వారు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రామ్ నగర్ కాలనీ లోని తన అన్న స్వగృహానికి తరలించి ఆ తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా.... తిప్పిరి రాజబాబు

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

బీసీ సంఘాల జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్ గా తిప్పిరి రాజబాబు ఎన్నికయ్యారు. బీసీ సంఘాల జేఏసీ సలహాదారులు నల్ల రాధాకృష్ణ నాచారం బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా తిప్పిరి రాజబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కన్వీనర్ రాజబాబు మాట్లాడుతూ ఉద్యమ మార్గదర్శకులు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. బిసి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ నియమానికి సహకరించిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులే రాజులు..



## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## బోనస్ 500 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## బిఆర్ఎస్ విషప్రచారాలు ప్రజలు నమ్మవద్దు

## ఎంపీ పోరిక బలరాం నాయక్

## ఎమ్మెల్యే రామచందర్ నాయక్

**డోర్నకల్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 13**

రైతులు రాజులు కింటాకు బోనస్ 500 రూపాయలు ఇచ్చిన కవిత కాంగ్రెస్ ప్రభుత్వానిదే సంక్షేమ పథకాలు అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ప్రభుత్వవిప్ జాటోతు రాంచందర్ అన్నారు. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ నరసింహులపేట మండలలోని రామన్నగూడెం వంతడుపుల గ్రామాల్లో ఐకేపీ సెంటర్ ను టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ జాటోతు రాంచందర్ నాయక్, అనంతరం వారు మాట్లాడుతూ. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పాలన కొనసాగిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ఆదరణను పొందిందన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీతో పాటు రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు బోనస్ రూ. 500 ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి, పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనను ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ కొంతమంది నాయకులు విషప్రచారం చేస్తున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మండల నాయకులు ,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# యాదాద్రిలో నిరంతర హరినామ సంకీర్తన జరపాలి

### -కవులు కళాకారుల సంఘం విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి ఫోకస్ న్యూస్:**

తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే నిరంతర హరినామ సంకీర్తన ప్రక్రియను తెలంగాణలోని యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించాలని కవులు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మే 7వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర శ్రీ విజయ శంకర స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ కవులు కళాకారులు ధర్నాకు ఉపక్రమించినట్లు వారు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఏ గుడికి వెళ్ళినా భజన సభ్యులకు ఉచిత దర్శనం తో పాటు ప్రసాదం ఇస్తూ గుర్తింపు కార్డులు ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు వెంకట్రాములు, నగేష్ యాదవ్, చిన్నారెడ్డి, బాల్ రెడ్డి, వామనాచారి, కురుమయ్య, శ్రీశైలం, సురేష్, మాధవరెడ్డి, శ్రీను శెట్టి, వెంకటయ్య, శేఖరయ్య శెట్టి, హనుమంతు రెడ్డి, మోహన్, వెంకటేష్, వై. భరత్ సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం నాచారంలో నిర్వహించారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి వేడుకల ఉత్సవ కమిటీ కన్వీనర్ రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారంలో పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్, రాఘవేంద్ర నగర్ ఉన్న అంబేద్కర్ విగ్రహాలతో పాటు పరిసర ప్రాంతాలను నాచారం డివిజన్ బిజెపి నాయకులు శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, ప్రతాపరెడ్డి, రమేష్, నవీన్ రెడ్డి, అభిషేక్ గౌడ్,అమర్ నాథ్, రాఘవేంద్ర రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, బాలు,కౌశిక్, సురేందర్, శ్రీ మూర్తి నాగరాజ్, శేఖర్ గుప్తా, యోగేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సావ సభను విజయవంతం చేయండి



## తొర్రూర్ మున్సిపాలిటీ పదకొండవ వార్డు లో సన్నాహక సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 13**

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు జనసమీకరణ నాయకులను, కార్యకర్తలను, యూత్ నాయకులను తరలించేందుకు తొర్రూర్ మున్సిపాలిటీ పదకొండవ వార్డులో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు పార్టీకి నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సైనికుల్లా పనిచెయ్యాలి.ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేయ్యాలి.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలను తెలిపి బీఆర్ఎస్ను బలోపేతం చెయ్యాలి.వరంగల్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి.. అందరి సహకారంతో రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామినీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాజీ వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి-నాగరాజు,ధరవాత్ జైసింగ్,పేర్ల జంపా, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య సద్గుణమ్మ, వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,యూత్ అధ్యక్షులు చి%శీ%తల రాజు,వార్డు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ దేవతలు సంస్కృతీ, సాంప్రదాయాలకు చిహ్నాలు

### -మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



గ్రామ దేవతలు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలు అని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి అన్నారు. ఆదివారం రేవల్లి మండలం చెన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతలను తమ ఇలవేల్పులుగా కొలుస్తూ భక్తి పారవశ్యాన్ని చాటుతారని తెలిపారు. బాలికలను బాగా చదివించాలని కుటుంబ వ్యవస్థకు బాలికలే అండగా నిలుస్తారని చెప్పారు. గ్రామ అభివృద్ధికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు నా సహకారం అన్నివేళలా ఉంటుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజు రెడ్డి రమేష్ ఆశన్న బాలు చిన్నయ్య శ్రీశైలం సంజీవ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.